## తైక్వాండోలో విద్యార్థుల ప్రతిభ



తాండూర్ : విద్యార్థులతో కరస్పాండెంట్ శరత్‌కుమార్, ప్రిన్సిపాల్

తాండూర్, డిసెంబర్ 9 : లక్షట్‌పేట్‌లో 8వ తేదీన జరిగిన నాల్గో రాష్ట్ర స్థాయి ఓపెన్ టూ ఆల్ స్టైల్ కరాటే కుంగ్ ఫూ చాంపియన్‌షిప్ పోటీల్లో తాండూర్ మండల కేంద్రంలోని విద్యా భారతి హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ చూపినట్లు కరస్పాండెంట్ సురభి శరత్‌కుమార్ తెలిపారు. అండర్–9 కటాస్ విభాగంలో కోట లక్ష్మినిహారిక (గోల్డ్ మెడల్), అండర్–10 విభాగంలో పులగం నందిత (గోల్డ్ మెడల్), అండర్–13 విభాగంలో కామని నక్షత్రదీపిక (గోల్డ్ మెడల్), అండర్–11 స్పారింగ్ విభాగంలో రాజ్‌పురోహిత్ ధనరూప్‌సింగ్ (బ్రాంజ్ మెడల్), అండర్–12 విభాగంలో సార్ల మోక్షిత్ (గోల్డ్ మెడల్), కస్తూరి శివచరణ్ (బ్రాంజ్ మెడల్), అండర్–13 విభాగంలో గంధెశీ విశ్వక్‌తేజ్ (గోల్డ్ మెడల్) బహుమతులు సాధించారని పేర్కొన్నారు. వీరిని పాఠశాల కరస్పాండెంట్ సురభి శరత్‌కుమార్, ప్రిన్సిపాల్ సరోజిని, పీఈటీలు, ఉపాధ్యాయుల బృందం, ప్రెసిడెంట్ చిరంజీవి, కరాటే మాస్టర్ సెక్రటరీ రాజేశ్, ఇన్‌స్ట్రక్టర్ ఇప్ప శ్రావణి అభినందించారు.

**'కృష్ణవేణి' విద్యార్థులకు పతకాలు..**

బెల్లంపల్లి, డిసెంబర్ 9 : నాల్గో రాష్ట్ర స్థాయి ఓపెన్ టూ ఆల్ స్టైల్ కరాటే చాంపియన్‌షిప్ పోటీల్లో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు బహుమతులు సాధించారు. రెండు గోల్డ్, ఏడు సిల్వర్, రెండు బ్రాంజ్ మెడళ్లు కైవసం చేసుకున్నారని పాఠశాల డైరెక్టర్ ఈరబత్తుల రవిప్రసాద్ తెలిపారు. ఎం అలోక్, పీ పునీత్ గగన్, ఎం హర్షిత్, జీ రిత్విక్, డీ వశీకరణ్, వీ వైష్ణవి, సుశ్మశ్రీ, కే ప్రశంస, కే ప్రణతి, ఈ సహస్, శ్రీనివాస్ బహుమతులు సాధించినట్లు వివరించారు. ప్రిన్సిపాల్ రాజా రమేశ్, కరాటే మాస్టర్ స్రవంతి, పీఈటీ మల్లేశ్ యాదవ్, సంతోష్ యాదవ్ విద్యార్థులను అభినందించారు.



బెల్లంపల్లి : విద్యార్థులతో కరస్పాండెంట్ రవిప్రసాద్

## సింగరేణి స్థితిగతులపై అవగాహన కల్పించాలి

మందమర్రి, డిసెంబర్ 9 : మందమర్రి ఏరియాలోని అన్ని గనులు, విభాగాల్లో నిర్వహించనున్న మల్టీ డిపార్ట్‌మెంటల్ సమావేశాల్లో సంస్థ స్థితిగతులపై ఉద్యోగులకు అవగాహన కల్పించాలని ఏరియా జీఎం జీ దేవేందర్ సూచించారు. జీఎం కార్యాలయ ఆవరణలోని కాన్ఫరెన్స్ హాలులో మల్టీ డిపార్ట్‌మెంటల్ కమిటీలతో సోమవారం నిర్వహించారు. ఏరియాలోని అన్ని గనులు, విభాగాల్లో ఈ నెల 10 నుంచి 17వ తేదీ వరకు మల్టీ డిపార్ట్‌మెంటల్ సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. 2023–24 ఆర్థిక సంవత్సరంలో కంపెనీ సాధించిన అంశాలు, 2024–25లో నిర్దేశిత లక్ష్యాలు, సెప్టెంబర్ వరకు సాధించిన ఉత్పత్తి వివరాలు, భూగర్భ గనుల్లో యంత్రాల వినియోగం, కంపెనీ భవిష్యత్ ప్రణాళికలు, ముందున్న సవాళ్లు, ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించేందుకు చేపట్టాల్సిన ప్రణాళికలు, తదితర అంశాలపై అవగాహన కల్పించాలని సూచించారు. ఎస్‌వోటూ జీఎం విజయ్ ప్రసాద్, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు భీమనాథుని సుదర్శన్, బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేశ్, ఏరియా ఇంజినీర్ వెంకటరమణ, కేకే గ్రూప్ ఏజెంట్ రామదాసు, డీజీఎం(ఐఈడీ) రాజన్న, పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్, డీజీఎం(ఎఫ్ అండ్ ఏ) ఆర్‌వీఎస్‌కే ప్రసాద్, గనుల మేనేజర్లు పాల్గొన్నారు.



హాజీపూర్ పోలీస్ స్టేషన్‌లో..



మందమర్రి రూరల్ : అరెస్ట్ అయిన మాజీ సర్పంచులు



కాసిపేట : దేవాపూర్ పోలీస్ స్టేషన్‌లో..

# పెండింగ్ బిల్లులు చెల్లించాలి



చెన్నూర్ రూరల్ : పోలీస్‌స్టేషన్‌లో మాజీ సర్పంచులు



లక్షెట్టిపేట పోలీస్ స్టేషన్‌లో..

చెన్నూర్ రూరల్/లక్షెట్టిపేట/కోటపల్లి /కాసిపేట/హాజీపూర్/బెల్లంపల్లి/వేమనపల్లి/మందమర్రి రూరల్/నెన్నెల, డిసెంబర్ 9 : డిసెంబర్ 9: పదవిలో ఉన్నప్పుడు చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించి బిల్లులు విడుదల చేయాలని కోరుతూ మాజీ సర్పంచుల సంఘం జేఏసీ రాష్ట్ర నాయకులు 'చలో అసెంబ్లీ', ముట్టడికి పిలుపునిచ్చారు. సోమవారం నిరసన తెలిపేందుకు హైదరాబాద్‌కు వెళ్తున్న పలు గ్రామాల్లోని మాజీ సర్పంచ్‌లను ముందస్తుగా పోలీసులు అదుపులోకి తీసుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. చెన్నూర్ మండలంలో మాజీ సర్పంచులు బుర్ర రాకేశ్‌గౌడ్(కిష్టాపూర్), అయిత సురేశ్‌రెడ్డి, మధూకర్, పోలు రవిగౌడ్‌ను పోలీసులు అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. లక్షెట్టిపేట మండలంలో మాజీ సర్పంచ్‌లు గోళ్ల రవీందర్(గుల్లకోట), బండి సత్తయ్య(కొత్త కొమ్ముగూడెం), సొల్లు సురేశ్(కొత్తూర్)ను లక్షెట్టిపేట పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. కోటపల్లి మండలంలోని మాజీ సర్పంచ్‌లు అక్కల మధూకర్, కాయిత మల్లేశ్, పూరెళ్ల సతీశ్, పిల్లి సమ్మయ్య, గజ్జల చంద్రును కోటపల్లి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. కాసిపేట మండలంలోని మాజీ సర్పంచ్‌లు ఆడె బాదు, బోయిని తిరుపతిని అరెస్ట్ చేసి కాసిపేట పోలీస్‌స్టేషన్‌కి తరలించారు. మాజీ సర్పంచ్‌లు అజ్మీరా తిరుపతి నాయక్, పెంద్రం హన్మంతు దేవాపూర్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. హాజీపూర్ మండలంలోని మాజీ సర్పంచ్‌లు గోళ్ల శ్రీనివాస్(పడ్తన్‌పల్లి) జాడి సత్యం(దొనబండ), మంచాల శ్రీనివాస్(ముల్కల్ల), లగిశెట్టి లక్ష్మి–రాజయ్య(గుడిపేట) హాజీపూర్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. బెల్లంపల్లి మండలం లింగాపూర్, లంబాడీ తండా, తాళ్లగురిజాల మాజీ సర్పంచులు కారుకూరి వెంకటేశ్, గుర్రాల రాయమల్లు, గుజ్జుల వెంకటేశ్‌ను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. వేమనపల్లి మండలం సుంపుటం, వేమనపల్లి మాజీ సర్పంచులు కొండగొర్ల బాపు, కుబిడె మధూకర్‌ను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. సాయంత్రం వదిలి పెట్టారు. మందమర్రి మండలంలోని మాజీ సర్పంచ్‌లు సల్లూరి సది, ఫిరోజ్‌ను పోలీసులు అరెస్ట్ చేసి, స్టేషన్‌కు తరలించారు. నెన్నెల మండలంలోని మాజీ సర్పంచులు బోయిని మల్లేశ్ (నందులపల్లి), తోట సుజాత (నెన్నెల), లక్ష్మి (గున్నూర్), శశికళ (గొల్లపల్లి), లక్ష్మి (మైలారం), సుధా (గంగారాం), మేకల శారద (చిన్న వెంకటాపూర్), మల్లేశ్ (కొత్తూర్)ను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు.

# అర్జీల పరిష్కారానికి చర్యలు

నస్పూర్, డిసెంబర్ 9 : ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, త్వరగా పరిష్కరించేలా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని మంచిర్యాల అదనపు కలెక్టర్ మోతీలాల్ పేర్కొన్నారు. కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో బెల్లంపల్లి ఆర్డీవో హరికృష్ణతో కలిసి అర్జీదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా మంచిర్యాల, మందమర్రి, కన్నెపల్లి, బెల్లంపల్లి, జైపూర్, కాసిపేట, జన్నారం, నస్పూర్ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు దరఖాస్తులను అందజేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో అందిన ప్రతి దరఖాస్తును పరిశీలించి పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

**గ్రూప్ 2 పరీక్షలు సమర్థవంతంగా నిర్వహించాలి ..**

జిల్లాలో 15, 16 తేదీల్లో జరుగనున్న గ్రూప్ 2 పరీక్షను సమర్థవంతంగా నిర్వహించేలా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని అదనపు కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. 48 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు, 14,951 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానున్నట్లు వెల్లడించారు. 15న ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12:30 వరకు పేపర్–1, మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు పేపర్–2, 16న ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పేపర్–3 ఉంటుందని తెలిపారు. ఉదయం 8:30 నుంచి, మధ్యాహ్నం 1:30 గంటల నుంచి కేంద్రం లోకి అనుమతించనున్నట్లు పేర్కొన్నారు.



నస్పూర్ : దరఖాస్తులు స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్ మోతీలాల్



ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్ : అర్జీలు స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్ డేవిడ్

**ఆసిఫాబాద్‌లో అర్జీల స్వీకరణ..**

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, డిసెంబర్ 9 : కుమ్రం భీం ఆసిఫాబాద్ కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో ఆసిఫాబాద్ ఆర్డీవో లోకేశ్వర్ రావుతో కలిసి అర్జీదారుల నుంచి అదనపు కలెక్టర్ ఎం డేవిడ్ దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజావాణి కార్యక్రమం ద్వారా అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## హత్య కేసులో ఒకరి అరెస్ట్

మంచిర్యాల అర్బన్, డిసెంబర్ 9 : మంచిర్యాల జిల్లా కేంద్రంలో తీగల భాగ్య (46)ను హత్య కేసులో నిందితుడు వీరాస్వామిని అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించినట్లు మంచిర్యాల సీఐ ప్రమోద్‌కుమార్ తెలిపారు. సోమవారం ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. కాగాజ్‌నగర్‌కు చెందిన భాగ్య.. గతంలోనే భర్త వెంకటేశ్ మృతి చెందగా, మంచిర్యాల ఎంఆర్వో కార్యాలయం పక్కన గల నిర్మాణంలో ఉన్న బిల్డింగ్‌లో వీరాస్వామి సహజీవనం చేస్తున్నది. ఆదివారం మధ్యాహ్నం 1 గంట సమయంలో ఇద్దరూ మద్యం తాగుతూ డబ్బు విషయంలో గొడవ పెట్టుకున్నారు. ఈ క్రమంలో భాగ్యను వీరాస్వామి బండరాయితో కొట్టి హత్యచేశాడు. భాగ్య చెల్లెలు సంపతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించినట్లు సీఐ తెలిపారు. వీరస్వామిని పట్టుకొని కోర్టులో హాజరుపరుచగా, 14 రోజులు రిమాండ్ చేసి జైలుకు తరలించినట్లు వెల్లడించారు.

## అడవుల రక్షణ అందరి బాధ్యత

జన్నారం, డిసెంబర్ 9 : అడవులను రక్షించడం అందరి బాధ్యత అని రేంజ్ ఆఫీసర్ సుష్మారావు అన్నారు. మండలంలో బాదంపెల్లి, పుట్టిగూడ గ్రామాల్లో సోమవారం ప్రజలకు వన్యప్రాణులు, అడవుల రక్షణ వల్ల కలిగే లాభాలు, అవి లేకుంటే కలిగే నష్టాలను వివరించారు. ఈ కార్యక్రమంలో అటవీ అధికారులు పాల్గొన్నారు.

## బాల్ వివాహ్ ముక్త్ భారత్‌పై అవగాహన

వాంకిడి, డిసెంబర్ 9 : మండలంలోని బంబారా ఆశ్రమ పాఠశాలలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం, చైల్డ్ హెల్ప్ లైన్ సంయుక్త ఆధ్వర్యంలో బాలల హక్కుల రక్షణ(బాల్ వివాహ్ ముక్త్)భారత్‌పై అవగాహన కల్పించారు. సోమవారం బాలల సంరక్షణ అధికారి శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుంచే వారి హక్కులు, రక్షణ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. బాల్యవివాహాల నిర్మూలనలో విద్యార్థులదే ప్రముఖ పాత్ర అన్నారు. కార్యక్ర మంలో పాఠశాల హెచ్‌ఎం లక్ష్మీ ప్రసన్న, చైల్డ్ హెల్ప్ లైన్ సూపర్‌వైజర్ పీతాంబర్, సుకన్య, శకుంతల, సుగుణ, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలి

శ్రీరాంపూర్, డిసెంబర్ 9 : బెల్లంపల్లి రీజియన్ ఆడిట్‌లోని కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి వీరభద్రయ్య, ముస్కె సమ్మయ్య, బ్రాంచ్ కార్యదర్శి ఎస్‌కే బాజీసైదా కోరారు. సోమవారం శ్రీరాంపూర్‌లోని ఇంటర్నల్ ఆడిట్ ఫైనాన్స్ మేనేజర్ నాగలక్ష్మిని నాయకులతో కలిసి, కార్మికుల సమస్యలను ఆమె దృష్టికి తీసుకెళ్లారు. పిట్ కార్యదర్శి రాజు, రాజశేఖర్, మల్లేశ్, రమేశ్ పాల్గొన్నారు.

## చర్యలు తీసుకోవాలి

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, డిసెంబర్ 9 : జిల్లా వ్యాప్తంగా విచ్చలవిడిగా నడుస్తున్న గంజాయి, మట్కా, బెల్ట్ షాపులపై చర్యలు తీసుకోవాలని సీపీఐ (ఎం) నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా అదనపు ఎస్పీ ప్రభాకర్ రావుకు వినతి పత్రం అందజేశారు. జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు దుర్గం దినకర్, ముంజం ఆనంద్ కుమార్, టీకానంద్, శ్రావణి, నిఖిల్, కార్తిక్ ఉన్నారు. అకాల వర్షాలతో పత్తి, వరి పంటలు తడిసిపోయాయని, రైతులు నష్టపోకుండా ప్రభుత్వమే వాటిని కొనుగోలు చేయాలని వినతి పత్రం అందజేశారు.

## వ్యసనాలకు దూరంగా ఉండాలి

హాజీపూర్, డిసెంబర్ 9 : యువత వ్యసనాలకు దూరంగా ఉంటూ ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని, సాధన కోసం ముందుకుసాగాలని హాజీపూర్ తహసీల్దార్ శ్రీనివాస్ రావ్ దేశ్ పాండే సూచించారు. తహసీల్ కార్యాలయంలో సోమవారం యూఎస్‌ఎఫ్ఐ ఆధ్వర్యంలో మత్తు పదార్థాల వ్యతిరేక పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతు యువత ఒక్కసారి మత్తుకు బానిసై బంగారు భవిష్యత్ నాశనం చేసుకోవద్దన్నారు. యువత చెడు వ్యసనాల పట్ల దూరంగా ఉంటు తాము ఎంచుకున్న లక్ష్యాలను సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ హరిత, జిల్లా అధ్యక్షులు మల్లేష్, జిల్లా కార్యదర్శి తిరుపతి తదితరులున్నారు.

## వినతి పత్రం అందజేత

మంచిర్యాల అర్బన్, డిసెంబర్ 9 : తలసేమియా వ్యాధిగ్రస్తుల కోసం రక్తదాన శిబిరాలు నిర్వహించాలని గుడిపేట 13వ బెటాలియన్ కమాండెంట్ పీ వెంకట రాములును మంచిర్యాల ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జనరల్ సెక్రటరీ చందూరి మహేందర్ కోరారు. ఈ మేరకు సోమవారం ఆయనను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వ్యాధిగ్రస్తులకు అందిస్తున్న సేవలపై వారికి వివరించారు. జనవరి మొదటి వారంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తానని కమాండెంట్ హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.

## ఉచిత కంటి ఆపరేషన్లు

చెన్నూర్, డిసెంబర్ 9 : బండారి రాజేశ్వరీ చారిట్రబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చెన్నూర్‌లో సోమవారం 20 మందికి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేశారు. ఈ శిబిరంలో చెన్నూర్, కోటపల్లి, వేమనపల్లి మండలాలకు చెందిన వారికి ఆపరేషన్లు చేసినట్టు వైద్యులు అభిషేక్ చిందం తెలిపారు. ప్రతీ బుధవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్టు నిర్వాహకులు బండారి లక్ష్మణ్ తెలిపారు. చెన్నూర్, కోటపల్లి, వేమనపల్లి మండలాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## దరఖాస్తుల ఆహ్వానం

మందమర్రి రూరల్, డిసెంబర్ 9 : మండలంలోని ఆదర్శ(మోడల్) పాఠశాలలో గంటల ప్రాతిపదికన సివిక్స్ సబ్జెక్ట్ (పీజీటీ) బోధించేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ సారా తస్లీమ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సంబంధిత సబ్జెక్టుల్లో ఎంఏ పొలిటికల్ సైన్స్, బీఈడీ చేసిన వారు అర్హులని తెలిపారు. అర్హత, ఆసక్తి ఉన్నవారు 12వ తేదీ సాయంత్రం 4 గంటలలోగా ఆదర్శ(మోడల్) స్కూల్ కార్యాలయంలో దరఖాస్తులను సమర్పించాలని సూచించారు.

## పేకాట స్థావరాలపై దాడి

కాగజ్‌నగర్ రూరల్, డిసెంబర్ 9 : కాగజ్‌నగర్ మండలం ఈజ్‌గాం గ్రామ శివారులోని ఎల్లమ్మ గుడి ప్రాంతంలో పేకాట స్థావరంపై ఆదివారం అర్ధరాత్రి దాడిచేసి, ఐదుగురిని పట్టుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ అధికారి డీవీ శ్రీనివాస్‌రావు తెలిపారు. మరో నలుగురు పారిపోయినట్లు పేర్కొన్నారు. పట్టుకున్న వారిని ఈజ్‌గాం పోలీస్ స్టేషన్‌లో అప్పగించి, కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. వారి నుంచి 12,700 స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు.

## కరపత్రాలు విడుదల

ఆసిఫాబాద్ టౌన్, డిసెంబర్ 9 : ఎస్సీలను ఏబీసీడీలు వర్గీకరించాలని డిమాండ్ చేస్తూ 19వ తేదీన హైదరాబాద్‌లో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించతలపెట్టిన మాదిగల మహా గర్జన కరపత్రాలను ఆ సంఘం నాయకులు సోమవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ వద్ద విడుదల చేశారు. అంతకుముందు జిల్లాలోని రెండు నియోజకవర్గాల్లో గ్రామ, మండలస్థాయిలో బైక్ ర్యాలీ తీయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బొమ్మన ధర్మయ్య, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సముద్రాల తిరుపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి మూతి లక్ష్మణ్, మోతే మురళి, సరస్వతి, హరీశ్, వంశీ, వడ్లూరి సుభాష్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★ త్రినేత్ర హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18K. 8520980099 / 8520874499.
NT-338976-AII
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

## యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడిగా చక్రపాణి

బెల్లంపల్లి, డిసెంబర్ 9 : టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడిగా గుండారపు చక్రపాణి ఎన్నికయ్యారు. పట్టణంలోని తాపీ సంఘం భవనంలో జరిగిన ఆ సంఘం జిల్లా మహసభల్లో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా జీ రాజావేణు, ఉపాధ్యక్షులుగా వీ కిరణ్‌కుమార్, ఎస్ లావణ్య, కోశాధికారిగా బీ కిరణ్, కార్యదర్శులుగా జీ నర్సయ్య, కే చంద్రమౌళి, జే బాపు, ఎస్ బబిత, బీ దేవదాస్, ఏ సంతోష్‌కుమార్, సీ హెచ్ శ్రీనివాస్, జీ సమన చైతన్య, ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా ఈ రవికుమార్, ఆడిట్ కమిటీ సభ్యుడిగా జీ సంపత్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారులుగా జీ శ్రీధర్, ఏ వెంకట్, వీ శాంతకుమారి వ్యవహరించారు. మహసభల్లో 18 మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి క్రికెట్ పోటీలకు లింగాపూర్ మోడల్ స్కూల్ విద్యార్థులు



విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్

దండేపల్లి, డిసెంబర్ 9 : జాతీయ స్థాయి క్రికెట్ పోటీలకు దండేపల్లి మండలం లింగాపూర్ మోడల్ స్కూల్ విద్యార్థులు ఎం జీవన్, ఉపేందర్, ఆంజనేయ శివప్రసాద్ ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ రామగిరి రమేశ్ సోమవారం తెలిపారు. చండిగఢ్‌లో జరిగే పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు. వీరిని ప్రిన్సిపాల్‌తో పాటు, పీడీ మహేందర్, ఉపాధ్యాయులు అభినందించారు.

## 16 నుంచి సీఆర్టీల నిరవధిక సమ్మె

ఆసిఫాబాద్ టౌన్, డిసెంబర్ 9 : సీఆర్టీల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ 16 నుంచి నిరవధిక సమ్మె చేయనున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు శంకర్ తెలిపారు. రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఏసీఎంవో ఉద్ధవ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఆర్టీలకు వెంటనే ఎంటీఎస్ చేయాలన్నారు. పీఆర్సీ అమలు చేయడంతో పాటు, గ్రీన్ ఛానల్ ద్వారా ప్రతినెలా ఒకటో తారీఖున వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు తిరుపతి, శంకర్, నవనీత్, రమేశ్, రవీందర్, జుగంధరావు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సామగ్రి అందజేత

రెబ్బెన, డిసెంబర్ 9 : రెబ్బెన మండలం పులికుంటకాలనీ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఇన్ఫోర్ సాఫ్ట్‌వేర్ కంపెనీ హైదరాబాద్ సాయంతో నిర్మాణ్ ఆర్గనైజేషన్ ద్వారా రెబ్బెన తహసీల్దార్ రామ్మోహన్‌రావు, ఎంఈవో వెంకటేశ్వర్ సోమవారం విద్యా సామగ్రి, ఆట వస్తువులు, స్కూల్ బ్యాగులు, వాటర్ ప్యూరిఫైర్, మూడు అల్మారాలు, 2 గ్రీన్‌బోర్డులు, స్కూల్ మైక్ సెట్ అందించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం శ్రీనివాసరావు, ఏపీసీ చైర్మన్ బుర్స లక్ష్మి, ఎస్‌ఎంసీ చైర్మన్ పోశన్న, తక్కలపల్లి స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎం మహేశ్వర్‌రావు, ఉపాధ్యాయులు రాజేందర్, శ్రీనివాస్, మమత, అంగన్‌వాడీ టీచర్ స్వప్న, మాజీ సర్పంచ్ బుర్స పోశమల్లు, ఉపాధ్యక్షుడు ఎర్గటి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## 'నిరుద్యోగ సంబురాలు సిగ్గుచేటు'

మంచిర్యాల (ఏసీసీ), డిసెంబర్ 9 : ఎన్నిక సమయంలో నిరుద్యోగ యువతకు కాంగ్రెస్ అనేక హామీలు ఇచ్చి, ఒక్కటి కూడా అమలు చేయకుండా నిరుద్యోగ సంబురాలు చేసుకోవడం సిగ్గుచేటని బీజేపీ జిల్లా అధ్యక్షుడు వీ రఘునాథ్ విమర్శించారు. ప్రభుత్వ వైఖరికి నిరసనగా సోమవారం పార్టీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. మరోవైపు బైకు ర్యాలీ తీస్తే, పోటీగా ఎమ్మెల్యే ప్రేం సాగర్ రావు కాంగ్రెస్ బైకు ర్యాలీ తీయడం పార్టీ మూర్ఖత్వానికి నిదర్శనమని ఆరోపించారు. మరోవైపు బైకు ర్యాలీకి స్థానిక ఏసీపీ వద్ద దరఖాస్తు చేసుకున్నా, సోమవారం వరకు అనుమతి రాకుండా ఎమ్మెల్యే ఒత్తిడి చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కలెక్టరేట్ ద్వారం వద్ద అడ్డుకోవడంతో రఘునాథ్ పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ తర్వాత ర్యాలీని ఓవర్ బ్రిడ్జి మీదుగా బెల్లంపల్లి చౌరస్తా వరకు కొనసాగించారు. ఈ కార్యక్రమంలో రజనీశ్ జైన్, ఎనగందుల కృష్ణమూర్తి, బొలిశెట్టి అశ్విన్, గుండా ప్రభాకర్, జోగుల శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## టీఎన్జీవో సభ్యత్వ నమోదు

హాజీపూర్, డిసెంబర్ 9 : ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడంలో టీఎన్జీవో ముందుంటుందని జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని జిల్లా అటవీశాఖ, సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని జిల్లా పంచాయతీ కార్యాలయ ఉద్యోగులకు సోమవారం ప్రధాన కార్యదర్శి భూముల రామ్మోహన్, అసోసియేట్ అధ్యక్షుడు శ్రీపతి బాపురావ్‌తో కలిసి సభ్యత్వ రసీదులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు రామ్ కుమార్, సంయుక్త కార్యదర్శి రవి కిరణ్, మంచిర్యాల యూనిట్ అధ్యక్షుడు నాగుల గోపాల్, సభ్యులు పాల్గొన్నారు.

## చిన్నారులకు అన్నప్రాసన

తాండూర్, డిసెంబర్ 9 : మండలంలోని మాదారం–1 అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. చిన్నారి రెడ్డి పృథ్వికి అంగన్‌వాడీ టీచర్లు ఎనగంటి సువర్ణ, తిరుమలేశ్వరి, చిన్నారి కుటుంబ సభ్యులతో కలిసి అన్నప్రాసన చేశారు. అనంతరం పిల్లల బరువు, ఎత్తు పరిశీలించారు. పిల్లల ఆరోగ్యస్థితి, 6 నెలలు నిండిన పిల్లలకు అదనపు ఆహారం అందించడం, పరిసరాల పరిశుభ్రత, ఆరోగ్యంపై తల్లులకు అవగాహన కల్పించారు. అనంతరం బాలామృతం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆయా, గర్భిణులు, బాలింతలు, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అవగాహన

కోటపల్లి, డిసెంబర్ 9 : జిల్లా సంచార ప్రయోగశాల ద్వారా కోటపల్లి మండలం అన్నారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు అవగాహన నిర్వహించారు. జిల్లా సైన్స్ సెంటర్ శిక్షకులు లక్ష్మణ్ విద్యార్థుల ముందు వివిధ ప్రయోగాలు చేస్తూ అవగాహన కల్పించారు. సంచార ప్రయోగశాల ద్వారా విద్యార్థులకు సైన్స్‌పై మరింత అవగాహన పెరుగుతుందని హెచ్‌ఎం సురేందర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఇంద్రసేనా రెడ్డి, మాజాజీ, మల్లేశ్, నాజియా, శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గణితంలో ఆసక్తి పెంచేందుకే పోటీలు

దండేపల్లి, డిసెంబర్ 9 : గణితంలో విద్యార్థులకు ఇప్పటి నుంచే ఆసక్తి పెంచేందుకు ప్రతిభా పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎంఈవో చిన్నయ్య పేర్కొన్నారు. దండేపల్లి మండలంలోని అన్ని యాజమాన్యాల పరిధి ఉన్నత పాఠశాలల పదోతరగతి విద్యార్థులకు సోమవారం స్థానిక ఉన్నత పాఠశాలలో మండల గణిత ఫోరం ఆధ్వర్యంలో ప్రతిభా పోటీలు(టాలెంట్ టెస్ట్)నిర్వహించారు. ప్రశ్న పత్రాలను ఎంఈవో విడుదల చేశారు. హెచ్‌ఎం నరేందుల శ్రీనివాస్, గణిత ఫోరం మండల అధ్యక్ష, కార్యదర్శులు ఏనుగు రమేశ్, రాజమౌళి, సభ్యులున్నారు.

## ఎస్సీ వర్గీకరణ ప్రక్రియను నిలుపుదల చేయాలి

వాంకిడి, డిసెంబర్ 9 : ఎస్సీ వర్గీకరణతో జిల్లాలోని బౌద్ధులకు(మహార్) తీవ్ర నష్టం కలుగుతుందని, రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రక్రియను నిలిపివేయాలని భారతీయ బౌద్ధ మహసభ జిల్లా అధ్యక్షుడు అశోక్ మహల్కార్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్‌లో సోమవారం బౌద్ధ సంఘం నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో భారతీయ బౌద్ధ మహా సభ జిల్లా ఆర్గనైజర్ విజయ్ ఉప్రె, మండలాధ్యక్షుడు జైరాం, అంబేద్కర్ యువజన సంఘం ఉపాధ్యక్షుడు దుర్గం హంసరాజ్, బౌద్ధ సమాజ్ అధ్యక్షుడు రాజేంద్ర ప్రసాద్, విలాస్, నాయకులు రాజేశ్వర్, రోషన్, అరుణ్, ప్రతాప్, దుర్గం దీపక్, డిలాజీ, మనోజ్, ప్రహ్లాద్, శ్రీధర్, వివేక్, చంద్రామని, నగేశ్ జాడే తదితరులు పాల్గొన్నారు.

## పశువుల వాహనం పట్టివేత

పెంచికల్‌పేట్, డిసెంబర్ 9 : అక్రమంగా పశువులను రవాణా చేస్తున్న వాహనాన్ని సోమవారం పట్టుకున్నామని ఎస్ఐ కొమురయ్య తెలిపారు. రాస్పల్లి గ్రామానికి చెందిన బులేరో డ్రైవర్ అంబిలపు శ్రీకాంత్, జాడి రవీందర్, చిట్యాల సత్యనారాయణ 6 పశువులను ఎల్కపల్లి నుంచి హైదరాబాద్‌కు తరలిస్తున్నారన్న సమాచాం మేరకు తెల్లవారుజామున 3 గంటల ప్రాంతంలో పట్టుకున్నామని పేర్కొన్నారు. వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు, పశువులను గోశాలకు తరలించినట్లు తెలిపారు.

## పోలీసుల తనిఖీ

వేమనపల్లి, డిసెంబర్ 9 : మావోయిస్టులు సోమవారం రాష్ట్రబంద్‌కు పిలుపునిచ్చిన నేపథ్యంలో నీల్వాయి ఎస్ఐ శ్యామ్ పటేల్ మండలంలో ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. వేమనపల్లి సరిహద్దు ప్రాణహిత పుష్కరఘాట్ వద్ద అవతలి వైపు మహారాష్ట్ర నుంచి వచ్చిన ప్రయాణికుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పడవలు నడిపే వారితో మాట్లాడుతూ.. అనుమానాస్పద వ్యక్తులు పడవ ఎక్కితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. మంగెనపల్లి రోడ్డు వద్ద ప్రధాన రహదారులపై వాహనాలను తనిఖీ చేశారు.

## అయ్యప్ప మహా మండల పడిపూజ

శ్రీరాంపూర్, డిసెంబర్ 9 : శ్రీరాంపూర్‌కాలనీ ప్రగతి స్టేడియంలో ఆదివారం అర్ధరాత్రి వరకు అయ్యప్పదీక్షాపరులు సామూహికంగా జిల్లాస్థాయిలో మాహ సంగమం, మండల పడిపూజ ఘనంగా నిర్వహించారు. అఖిల భారతీయ అయ్యప్ప ధర్మప్రచార సభ శ్రీరాంపూర్ శాఖ అధ్యక్షుడు బొడ్డు లక్ష్మణ్, వర్కింగ్ ప్రెసిడెంట్ సాదు వీరభద్ర స్వామి, ప్రధాన కార్యదర్శి భాస్కర్ల రాజేశం ఆధ్వర్యంలో దీక్షాపరులు, భక్తులు 108 మంది మహిళామాతలు, దివ్యజ్యోతులు, మంగళహారతులతో ఆర్కే 8 కాలనీ గణేశ్ మందిర్ నుంచి శ్రీరాంపూర్ పురవీధుల్లో శోభాయాత్ర చేపట్టారు. అనంతరం కేరళ తాంత్రికులు సంజీవ నంబూద్రి గురుస్వామితో మహా సంగమం, మహా మండల పడిపూజ, 18 దివ్య పదునెట్టాంబడి కళశాల పూజ, అభిషేకాలు నిర్వహించారు. మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు భక్తులకు అన్నదానం, తీర్థ ప్రసాదాలు ఏర్పాటు చేశారు. ఏబీవీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బేతి తిరుమల్‌రావు, జిల్లా అధ్యక్షుడు డాక్టర్ రాజ్‌కిరణ్, ఎస్‌వోటూ జీఎం సత్యనారాయణ పాల్గొని, పూజలు చేశారు. అరటిచెట్లతో నీలాద్రి, ముల్కల్ల రవికృష్ణ గురుస్వాముల మిత్రబృందంతో నిర్మించిన తాత్కాలిక పూజా మందిరాలు భక్తులకు కనువిందు చేశాయి. మహారాష్ట్రలోని సిరోంచ, పెద్దపల్లి, కుమ్రం భీం ఆసిఫాబాద్, భూపాలపల్లి, మంచిర్యాల జిల్లాల నుంచి దీక్షాపరులు హాజరయ్యారు. ఏబీవీపీ శ్రీరాంపూర్ సలహాదారులు తోట వెంకటేశం, చకిలం శ్రావణ్, ఏరియా కోశాధికారి సీహెచ్ సదానందం, కార్యదర్శి పడాల లింగయ్య, బొడ రాజేశ్, కే భరత్‌రెడ్డి, రామకృష్ణ, ఐలయ్య, ఆన్‌కారి హరీశ్, శ్రావణ్, దాసరి నవీన్, దాసరి కళ్యాణ్ బన్నీ, పుట్ట రవి, ప్రసాద్, బొడ్డున రమేశ్, చారి పాల్గొన్నారు.